

## సాయివంటి దైవంబు లేడోయి.... లేడోయి....

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్ద నిశీథిలో
ప్రతిధ్వనించాలి! ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞాన సౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి! ఆ సుజ్ఞాన సౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ, 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!' అని
అందరూ ఏక కంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధుర స్వప్నం.
ఆ స్వప్న సాఫల్యం కోసం శ్రీ సాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించటమే మనం చేయగలిగింది, చేయవలసింది.

--- శ్రీ బాబూజీ

## ఈ సంచికలో


1. సాయివంటి దైవంబు లేడోయి! లేడోయి! — శ్రీ బాబూజీ ............... 2
2. ఉన్నమాట - అనుకున్న మాట — గురుబంధువులు ............... 3
3. అంతుపట్టదు ఈ బంధం - అనుగ్రహమే జీవిత పర్యంతం — రామయ్య ............... 5
4. ఆనందం ఈ అనుబంధం — రాఘవేంద్రరావు ............... 8
5. ఒక్కటే బాట - అభయమే ప్రతిచోట — ప్రసాద్ ............... 11
6. రసస్పందన — గురుకృప ............... 13
7. సద్గురువే మిన్న అమ్మ ప్రేమ కన్న — వరలక్ష్మి ............... 16
8. 'చిన్న' విన్నపం — గురుకృప ............... 18
9. చిరునీడ - చిరునామా — గురుకృప ............... 18








చిరునీడల చిరునామాలు

# SAIBABA SATSANG KENDRAS
## TENALI

**Ramalingeswarapet**
Sainadhuni Satsanga Kendram
C/o. Ravi Tutorials
Bose Road, Tenali.
Ph : 08644 - 231808, 98491 67331
**Sunday : 3.00 to 5.00 pm.**

**Ganganammapet**
Sai Baba Satsanga Kendram
Upstairs Bank of India, Tenali.
Ph : 94401 96952, 93476 11250
**Sunday : 3.00 to 5.00 pm**

**Kothapet**
Sai Baba Satsanga Kendram
Beside Mahila Mandali, Tenali.
Ph : 08644 - 229035
**Sunday : 3.00 to 5.00 pm.**

**Bose Road**
Sai Baba Youth Satsanga Kendram
C/o. Sridevi Convent
Opp. Sai Baba Temple, Bose Road, Tenali.
Ph : 93476 35110, 94406 33634
**Sunday : 1.00 to 3.00 pm.**

**Ganganammapet**
Sai Baba Satsanga Kendram
Nalamvari Street
Ganganammapet, Tenali.
Ph : 08644 - 224064
**Thursday : 7.00 to 8.30 pm.**

**Ganganammapet**
Sai Baba Satsanga Kendram
7-33-10, Pokalavari Street
Ganganammapet, Tenali.
Ph : 08644 - 224998
**Friday : 7.30 to 9.00 pm.**

**Main Road**
Sai Baba Satsanga Kendram
Plot No. 1/3, RK Towers
Main Road, Tenali.
Ph : 08644 - 232969
**Saturday : 8.00 to 9.00 pm.**

**Sharob Bazar**
Sai Baba Satsanga Kendram
Rama Mandiram Street, Tulasiram Chowk,
Sharob Bazar, Tenali.
Ph : 08644 - 220882
**Every Day : 8.00 to 9.30 pm.**

**Angalakuduru**
Sai Baba Satsanga Kendram
Near Panchayat Office
Angalakuduru.
Ph : 08644 - 236336
**Thursday : 8.00 to 10.00 pm.**

**Jagarlamudi**
Sai Baba Satsanga Kendram
C/o. P. Venkateswara Rao
Main Road, Jagarlamudi.
Ph : 08644 - 258746
**Sunday : 8.00 to 10.00 pm.**

**Jagarlamudi**
Sai Baba Satsanga Kendram
C/o. S. Chandra Sekhar
Main Road, Jagarlamudi.
**Monday : 8.30 to 10.00 pm.**

**Sekuru**
Sai Baba Satsanga Kendram
In Sivalayam Temple
Sekuru
**Tuesday : 8.00 to 10.00 pm.**

**Burripalem**
Sai Baba Satsanga Kendram
Burripalem.
Ph : 08644 - 239862
**Saturday : 8.00 to 9.30 pm.**

**Pedaravuru**
Sai Baba Satsanga Kendram
Opp. Milk Booth
Pedaravuru, Tenali
Ph : 08644 - 223887
**Thursday : 6.30 to 8.30 pm.**

There are so many activities day-wise in all these Satsangs.
For total and vital information you can contact on the phone numbers given.





ఏ పండుగనూ జరుపుకోమని ప్రత్యేకంగా ఆదేశించని శ్రీ సాయిబాబా
స్వయంగా ఆదేశించిన ఏకైక పర్వదినం గురుపూర్ణిమ.
అందుకే బాబా ఆదేశానుసారం (సాయి సాంప్రదాయంలోని)
సాయిభక్తులు తప్పక పవిత్రంగా జరుపుకోవలసిన పర్వదినం
**గురుపూర్ణిమ** అంటారు **శ్రీ బాబూజీ.**





శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై! సద్గురు శ్రీ సాయినాథుని శరద్బాబూజీకీ జై!!

# గురుకృప



## గురుపూర్ణిమ సంచిక

గురోవినతిమీ కరీ హృదయ మందిరీ యా బసా! సమస్త జగ్‌హే గురు స్వరూప చీ ఠసో మానసా!
కరో సతత సత్కృతీ మతిహిదే జగత్పావనా

సద్గురు సందర్శనమే చరమ ఉపదేశం





చిన్న విన్నపం



'గురుకృప' విజయదశమి సంచికను చిన్నారుల సంచికగా సద్గురు పద సమర్పణం గావించాలన్న సంకల్పాన్ని క్రితం సంచికలో గురుబంధువులకు విన్నవించడం జరిగింది. గురుదేవుల చెంత అన్నప్రాశన చేయించుకొని, అక్షరాలు దిద్ది, అనుభవాలను, అనుభూతులను పొందుతూ వారి చల్లని దీవెనలు అందుకుంటూ, అమ్మా నాన్నలు కోప్పడితే 'గురువుగారికి చెప్తాము'ని అలుగుతూ, ఎట్టి కపటమూ లేక, వారికి కలిగిన భావాన్నే గురుదేవులకు విన్నవిస్తూ, అడిగినది ఇవ్వమని ఆ కరుణామూర్తి చెంతనే మారాం చేసే చనువు గలిగిన చిన్నారుల అనుభవాలను, మాటలను, పాటలను, వారు గీసిన చిత్రాలను ఆహ్వానిస్తోంది గురుకృప. విజయదశమి సంచిక కోసం వారి అనుభవాలను సెప్టెంబరు 15వ తేదీ లోపుగా పంపగలరు.

– గురుకృప

## చిరునీడ - చిరునామా

సాయి 'మాయి' ఒడిలోని ఆస్వాదనను అనుభవించేటందుకు 'చింతలను' కూడా చిరుగాలులుగా భావిస్తూ నిశ్చింతను పొందేటందుకు, నిత్య సాధకులై ప్రతీ పనిలోనూ కార్యసాధకులయ్యేటందుకు, సద్గురుదేవులు మనకొసగిన 'బడి' – ఎందరో గురుబంధువుల హృదయమందిరంలో కొలువుదీరిన సద్గురునాధుని 'గుడి' – సాయిపథ సత్సంగ కేంద్రం. సుఖసంతోషాలతో సంతృప్తిగా జీవిస్తున్న గురుబంధువుల 'స్వగతాల' కు సమాధానాలు ఈ సత్సంగాలు. కష్టంతో కన్నీరు కార్చే గురుబంధువులను 'సద్గురుమాయి' రూపంలో, మిషలుగా అక్కున చేర్చుకునే గురు(అను) బంధువులకు చిరునామాలు ఈ సత్సంగ కేంద్రాలు. సుఖమైనా, దుఃఖమైనా పంచుకునేది, విన్నవించుకునేది ఒక్కటే మాటతో–అదే 'సాయిబాబా'. భాష మారదు, బాణీ మారుతుందంతే! బంధం మారదు–వారివారి అవసరాలకు తగ్గట్లు బాధ్యత మారుతుందంతే. అందరినోట ఒకటేమాట. ఏ విషయానికైనా ఒకటే సమాధానం అది 'సాయిబాబా'. **'వాచ్య వాచకయోఃరభేదః'** – 'భగవంతునకు భగవన్నామమునకు బేధం లేదు'. కనుక భగవన్నామప్రాప్తియే భగవత్‌ప్రాప్తి. ఆర్ష ధర్మం ఈరోజుల్లో కేవలం 'వాణి' గా మిగలకుండా – సద్గురుమూర్తి అయిన గురుదేవులు మనకందించిన సజీవబాణి – 'సాయిబాబా' 'చిరునీడ'కు చేరుదాం. గొంతెత్తి పిలుద్దాం. పులకరించి పరవశిద్దాం. సాయిబాబా సత్సంగ పథంలో పయనిద్దాం.









సంపుటి : 8
సంచిక : 3
త్రైమాసిక పత్రిక
జూలై 2005

**నిర్వహణ**
గురూజి ఆశీస్సులతో గురుబంధువులు

**చిరునామా**
గురుకృప
22-1-50
గాంధిచౌక్
తెనాలి - 01

☎ 08644
227194 (O)
231808 (R)

**ముద్రణ**
రామకృష్ణ ప్రింటర్స్
విశాఖపట్నం
ఫోన్స్ : 2798072, 2740222

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై !
సద్గురు శ్రీ సాయినాధుని శరద్బాబూజీకీ జై !

# గురుకృప

## నిండు పున్నమి - పండు వెన్నెల

కలలా సాగిపోతోంది – కాలం – సద్గురు అనుగ్రహంతో! సద్గురు అభయమనే చిరునీడన సేదదీరి, జీవిత గమనంలో చీకట్లను పారద్రోలి, వెతల మార్గాన్ని వెలివేసి, వెలుగు మార్గాన పయనిస్తూ, గురు చంద్రుని నిండైన అనుగ్రహంతో జీవితాలు పండు వెన్నెలలా మెల్లగా, చల్లగా సాగిపోతున్నాయి. వెన్నెలను పంచే పున్నములెన్నో! అయితే సద్గురు చరణ దర్శనముతో పులకించి, సాయిస్మరణతో సర్వమూ శోభిల్లి, గురు కరుణార్ద్ర దృక్కులనెడి పండు వెన్నెలను కురిపించు పున్నమి – గురుపూర్ణిమ. గురుపూర్ణిమ ప్రాశస్త్యాన్ని గురుదేవుల మాటల్లోనే గమనిద్దాం – 'ఆధ్యాత్మిక సాధనా సౌధానికి మూలస్తంభం 'సద్గురువు'. సద్గురు కృప లేనిదే సాధకుడు వీసమెత్తు కూడా ముందుకు పోలేడు. గురుపూర్ణిమ సంబరాల పండుగ కాదు. వీలయినంత కాలాన్ని సద్గురు ధ్యానంలోనూ, సద్గురు స్మరణలోనూ గడిపి, ఆనాడు వెల్లువగా ప్రవహించే సద్గురు అనుగ్రహామృత ప్రవాహంలో ఓలలాడటమే గురుపూర్ణిమనాడు మనం చేయవలసింది.

వరదాయి శ్రీసాయి–కరుణతో మనలను సద్గురుమూర్తి అయిన బాబూజీ చెంతకు చేర్చారు. సాయినాధుని కృపారసం మనపై కుండపోతగా వర్షించి –మనమందరం సమర్ధ సద్గురునాధులైన బాబూజీ పదాశ్రయుల మయ్యాము. సద్గురువు కేవలం ఒక రూపంగా మాత్రమే భాసిస్తున్నట్లు భావిస్తే మనమెంతో పొరబడినట్లే. సద్గురుమూర్తి మన ముందు – ఒక తత్త్వంగా, ఒక విషయంగా, ఒక ప్రక్రియగా శోభిస్తున్నారు. (The guru is not a person but a function, a process, a principle) వారి బిడ్డలుగా ఈ జగతిన శోభిస్తున్న మనకు సత్య పదార్థాన్ని గోచరింప చేయటానికి ఒక మార్గదర్శిగా ఉండి, వెలుగు బాటన పయనింపచేస్తున్నారు. అవసరాల నెరిగి ఆదుకుంటున్నారు, ఆవేదనలను తీర్చుతూ అక్కున చేర్చుకుంటున్నారు, బంధాలకు బాధ్యత వహిస్తున్నారు, ప్రతిఫలాపేక్షలేని ప్రేమతో, మనలను ప్రాణంలా కాపాడుకుంటున్నారు. అపారమైన సద్గురు మహిమలోని ఒక రేణువును వర్ణించే ప్రయత్నంలో గురుకృప–

ఉన్నమాట - అనుకున్నమాట







## పథమునే తెలిపేటి పదములే చదివి

ఋణానుబంధ రూపేణ దైవమే మనపై దయతో అవతరిస్తే ఆ అవతారమే -సద్గురువు. (God compassionately taken the form of Sadguru). ఎందుకు ఈ రూపు? మన కళ్ళకు గోచరమయ్యే అంశాన్ని మాత్రమే మనం చక్కగా అవగాహన చేసుకొనగలం-కనుకనే ఈ రూపు (Sadguru was taken this form because we believe only that we can see). ఇక ఏమిటి ఆయన అవతార కార్యం - మన యొక్క పరిపూర్ణ స్వరూపమైన సద్గురువు, మనలను వారిలా తీర్చిదిద్దే కార్యక్రమమే వారి అవతార కార్యం. మరి ఈ లీలలు ఎందుకు అంటే మనలను పూర్ణులుగా చేసేటందుకు సోపానాలు. ఏ మిష నైనా చెంత చేర్చుకున్న ప్రతి జీవిని గమ్యం చేరుస్తారు వారు. ఆ పనిలో బుజ్జగింపులు, లాలింపులు, శిక్షణలు. బిడ్డ మారదనుకుంటే భయపెట్టడాలతో సహా అన్నీ ఉంటాయి - ఎందుకు ఇవన్నీ అంటే - మనలను ఉద్ధరించేటందుకే! - మరి ఆయన వీటి నుంచి ఆశించేది - శ్రద్ధ - సబూరీలతో మనం వారిలా పరిణితి చెందడమే. (Our guru will employ various measures to coax, cajole, or even scare us out of our conditioned mind. And all the Sadguru wants in return from us is passionate involvement and unshakable commitment to our own growth). మనలను ఉద్ధరించేటందుకే కాలికి దారం కట్టి లాక్కున్నారు మనలను వారి చెంతకు. సరి! ఇక చెంతకు చేరిన మనం చేయాల్సిన పని! చిత్త శాంతిని ప్రసాదించిన ఈ సన్నిధే మనకు అనన్యమవ్వాలి. వారి చెంతకు చేరాక లభించిన ప్రతీ అంశాన్ని తనివితీరా ఆస్వాదించాలి. అనుభూతుల ఆస్వాదన మనకు వారిపై ప్రగాఢ విశ్వాసాన్ని కలిగించాలి. వారి చెంతకు రాక పూర్వపు పరిస్థితిని, ప్రస్తుత పరిస్థితిని సమీక్షించుకుంటూ, మనలోని పరిణితిని బేరీజు వేసుకుంటూ సద్గురు చరణమనెడి గమ్యం వైపు మన గమనాన్ని మలచుకోవాలి.

ఏమిటి? కేవలం గురువు గూర్చి మన గమనాన్ని మార్చుకోవాలా? మార్చుకోవాలి! ఎందుకంటే ఈ సృష్టిలో ఈ ఒక్క బంధమే ఎట్టి ప్రతిఫలాపేక్ష లేని బంధం. అంతే కాదు! ఎట్టి సంబంధమూ లేకనే ఈ బంధం ముడిపడింది. (All earthly love is tainted by expectation of some return, this love is self-centred. The guru's love on the other hand, is impersonal, not related to his 'needs' but to our welfare) గురువు మనలను ప్రేమించేది కేవలం మన ప్రగతిని ఆశించి మాత్రమే! జగతిన ఈ ఒక్క బంధమే సత్యమై మనిషిని ఆలోచింపచేసేదిగా నిలుస్తోంది. The guru loves us for our own benefit. This is the purest, most elevating kind of love, without a particle of selfishness in it. This love of our welfare for the sake of our welfare is impossible in worldly relationships. సరి సరి! బాగుంది. ఈ విధంగా చూస్తే దైవం కూడా ఇంతే కదా! మనలను ఏ బంధము లేకుండానే కాపాడుతుంది కదా! దైవానుగ్రహం - పరుసవేదిలా పనిచేసి లోహంలా పడిఉన్న మనలను బంగారంలా మార్చితే, సద్గురు అనుగ్రహం ఈ లోహాన్ని ఏకంగా మరో పరుసవేదిలా మార్చుతుంది. God, you have made me like yourself, just as the touch stone turns base metal to gold. Sadguru, you have done more than that because









## అంతటా నిండిన ఆరూపు చూసి

అందిస్తుంది ఈ స్వానుభవం. పురందరే స్మృతికి ఆనాటి సాయి వాక్కు సత్యమయితే, గురుదేవుల అవ్యాజ ప్రేమకు వారు వారి బిడ్డల పట్ల చూపే శ్రద్ధ నిత్యసత్యం. **గురుకృప.**

2004 విజయదశమి గురుకృప సంచిక చదవగానే నాకు కలిగిన ఆనందం అంతా ఇంతా కాదు. అప్పటి వరకు అసంబద్ధంగా ఉన్న ప్రశ్న - ఈ ప్రపంచంలో అందరి కన్నా ఎవరి ప్రేమ గొప్పదన్న ఆలోచనకు సమాధానం దొరికింది. పురందరే పట్ల బాబా చూపిన ప్రేమను గూర్చి చదివి అవగతమయింది అన్నిటి కన్నా సద్గురు ప్రేమే మిన్న అని. ఆ సందర్భంలో నాకొక చిరుస్మృతి గుర్తొచ్చి గురుకృపకు వ్రాస్తున్నాను.

1996 జూలైలో మా అమ్మకు అనారోగ్యం కారణంగా తెనాలి డాక్టర్లు నమ్మకం చెప్పకపోయేసరికి, గురువుగారి మీద భారం వేసి, నేను, అమ్మ, అక్క శిరిడీ వెళ్ళి, అక్కడ 22 రోజులు ఉన్నాము. పాత సాయిపథ ఆశ్రమంలో సత్సంగం కాగానే గురువు గారి దర్శనముండేది. అక్క, అమ్మ దగ్గర ఉండేది. నేను సత్సంగం, భజన గురూజీ దర్శనం చేసుకొని రూంకెళ్ళేదాన్ని. ఒకరోజు సత్సంగం కాగానే ఒక గురుబంధువు జంట్స్‌తో నవ్వుతూ ఈ రోజు 'గురూజీ దర్శనం లేదు' అని అన్నారు. వారు జోక్ చేస్తున్నారని తెలియక నేను రూంకి వెళ్ళిపోయాను. మర్నాడు ఉదయం బాబా మందిరానికి వెళ్తూ, సాయిపథంలో గురూజీకి నమస్కారం చేసుకుని వెళ్దాం అని అనుకొని ఆశ్రమానికి వచ్చాను, ఉదయం 9 గంటల సమయంలో, అదే సమయంలో ముందు రోజు రాత్రి గురూజీ దర్శనం లేదని చెప్పిన గురు బంధువు బయటకు వస్తూ "ఏంటి? రాత్రి మీరెవ్వరు దర్శనానికి రాలేదు" అని అన్నారు. నేను వెంటనే 'మీరు దర్శనం లేదన్నారు గదా! అంటే, నేను ఎందుకు అట్లా చెపుతాను అంటూ వాపోయారు. ఆ గురుబంధువు ఇంకా ఇలా చెప్పారు. రాత్రి సత్సంగంలో గురుదేవులు "అందరూ దర్శనానికి వచ్చారు కానీ, వీళ్ళెవరూ దర్శనానికి రాలేదు. పాపం వాళ్ళమ్మకెట్లా ఉందో? ఏమో? అస్సలు వాళ్ళున్నారో? లేక తెనాలికి వెళ్ళిపోయారో, రేపు ఉదయమే నీవు వాళ్ళున్న చోటుకెళ్ళి చూసిరా!" అంటూ ఆ గురుబంధువును పురమాయించారు. అందుకని ఇప్పుడు మీకోసమే బయలుదేరాను నేను, అన్నారు ఆ గురుబంధువు. నిజంగా గురువుగారు మమ్మల్ని అడిగారా! మమ్మల్నింతగా కనిపెట్టుకొని ఉన్నారా! అని అడుగుతూ ఉంటే నా కళ్ళు చెమర్చాయి. ఔనండీ, రాత్రంతా మీ గురించి మాట్లాడుతూ ఉన్నారు అన్నారు ఆ గురుబంధువు. ఇక మందిరానికి వెళ్ళకుండా వెళ్ళి మా అమ్మకు ఈ చల్లని వార్త చెప్పి మందిరానికి వెళ్ళాను.

సద్గురుమాయి ప్రేమంటే ఇదే కాబోలు. ఆ రోజుల్లో వారి దర్శనానికి వెళ్ళినపుడు 'అమ్మకెలా ఉంది' అని అడుగుతున్నప్పుడు గురువుగారి ప్రేమను మానసికంగా అనుభవించానే గానీ 'అమ్మప్రేమ'తో పోలిక చూడలేదు. నాడు సాయి మాతృప్రేమను పురందరే అనుభవించిన తీరు చదివాక, మనపై శ్రీ బాబూజీ ప్రేమను అర్థం చేసుకోగలిగాను.

**- గురుబంధువు వరలక్ష్మి**







రసస్పందన

పిమ్మట నేను వారి యొక్క కృపాదృష్టికి నోచుకున్నాను. మొట్టమొదటిసారి వారి అనుగ్రహవీక్షణం నన్ను తాకింది." బ్రంటన్ ప్రశ్నలు ఏమీ అడగకపోవడం చూసి మరల పెద్దగా అడుగుతాడు, మార్గదర్శి–మీరు మహర్షిని ప్రశ్నించబోవట్లేదా! అని. అయితే, అదే సమయంలో తనను ఆవరించిన ఆ అనుగ్రహవీక్షణాన్ని గమనిస్తున్న బ్రంటన్, మహర్షి చూపులో ఇంకొక ప్రశ్నను గమనిస్తాడు. "నీవూ, ఈ మానవులందరూ కూడా పొందగల్గిన ఇంతటి ప్రగాఢ శాంతిని రుచి చూసిన తరువాత కూడా ఇంకా నీలో మనస్సును కలత పరిచే సందేహాలున్నాయా అని?" వెంటనే ఆ ప్రశ్నను అడిగిన సాధకుని వంక చూసి బ్రంటన్ అంటారు "లేదు, ప్రశ్నించేందుకు ఏమీ లేదు..."

ఇక ప్రశ్నలకు చోటు లేదనిపిస్తుంది బ్రంటన్‌కు. **'అఖిల సంశయవారణం'** అన్నట్లు బ్రంటన్ మనసున దాగి ఉన్న ప్రశ్నలన్నీ పటాపంచలవుతాయి. సద్గురు పదాశ్రయులకు వారు పారిజాతవృక్షమే కదా!. వారి చూపులోనూ, మాటలోనూ మనకు ఒక మానసికోల్లాసము లభించే గొప్పతనం ఉంది. "వారి నోట నుండి వెలువడే ప్రతిమాటలోను ఒక జీవనసత్యం దాగి ఉంది" అంటారు బ్రంటన్. సద్గురుమూర్తి యొక్క అనుగ్రహభాషణాన్ని, వారి దర్శనాన్ని ఈ మాటలు వర్ణించలేవు, తృప్తినీయలేవు. ఎందుకంటే, అంతరాంతరాళలో దాగి ఉన్న జీవన సత్యాల గూర్చి, ఆధ్యాత్మికతను గూర్చి ఎన్ని మాటలు మూటలుగా అందించినా, స్వచ్ఛమైన, సహజమైన ఆ ఆధ్యాత్మిక సువాసనను అందించడం ఎవ్వరి తరమూ కాదు. అందుకే అంటాడు అట్లాంటిక్ ఎమర్సన్ – "నేను జ్ఞానపూర్ణుల అరుదైన సాంగత్యంలో బంగారు ఫలాలను ఏరుకుంటున్నాను" అని. *I Pluck golden fruit from rare meetings with wise men.*


గురుకృప.

## సద్గురువే మిన్న - అమ్మ ప్రేమ కన్న

కాకతాళీయమే అయినా, ఈ గురుకృప సంచికలో మూడవసారి స్మరించుకుంటున్నాం, సాయి ప్రియభక్తుడు పురందరేను గూర్చి! తన ప్రథమ దర్శనంలోనే పురందరేను 13 రోజులు ఉంచి సాయి "ఏడు శతాబ్దాలుగా నాకతనితో సంబంధము ఉంది. అతడు రెండు వేల మైళ్ళ దూరంలో ఉన్నా అతడిని ఎన్నడూ మరువను, అతడు లేకుండా నేనేమీ తినను" అని పురందరే తల్లితో చెపుతారు. ఎన్ని జన్మల బంధమది, అంతుపట్టని ఋణానుబంధమది. సద్గురువు అందించిన మాతృత్వపు మాధుర్యాన్ని దండిగా అందించేది 'అమ్మ' అయితే, 'సప్త సముద్రాల ఆవల ఉన్నా తన చెంతకు లాక్కొచ్చి, లాలించి, ఆ జన్మ పర్యంతమే కాక అన్ని జన్మల్లో కాచుకొనేది సద్గురువనే 'అమ్మ'. బిడ్డను మరిచి ఒక్కసారైనా 'అమ్మ' తింటుందేమో కానీ, తన బిడ్డలు తినకుండా తానేమీ స్వీకరించరు సద్గురుమాయి. గురుకృప – విజయదశమి సంచికలో ఉన్నమాట – అనుకున్న మాటకు స్పందించి ఒక గురుబంధువు పంపిన ఒక మధుర స్మృతి ఈ అనుభవం. తల్లిప్రేమను తక్కువ చేయలేదు ఈ అనుభవం, అయితే అపరిమితమైన సద్గురు ప్రేమ సంద్రంలో మునిగి, పారవశ్యపు ప్రేమానందంలోని ఒక చిన్న బొట్టును









you've turned base metal not just into gold, but into a touchstone. పరుసవేదిలా పనిచేసే ఈ బంధం పూర్ణమయ్యిందనేందుకు సూచన ఏమంటే, సద్గురుమూర్తి మనలను వారి చెంతకు చేర్చుకొని, ఈ భువిపై వారు తప్ప మనకు ఏ ఇతర అంశము ఆనందాన్ని ఇవ్వకపోవడమే!

ఆహా ఇంత గొప్పదా ఈ బంధం, అమృతమే దాగుంది కదా ఈ అనుబంధం వెనుక! ప్రేమకు పెన్నిధి, శాంతికి సన్నిధి, అపార కృపానిధి అయిన సద్గురుమూర్తితో మన ఈ బంధం శాశ్వతమయితే? తప్పక శాశ్వతమే! మనం గురుస్మరణను విడవచ్చునేమోగానీ, సద్గురువు మన గూర్చి తలపోయని క్షణముండదు. (I take care of my people generation after generation night and day).

సద్గురూ! పువ్వులా మేము పుట్టిన క్షణమే మీ అర్చనకు అర్హులమయ్యాము కనుక, సదా మీ పాదపద్మముల నారాధించుచు ఆనందముతో జీవించు భాగ్యమును ప్రసాదించుము. ఈ క్షణం నుంచి సద్గురు శరణాగతి పథమున అనుకూలమైన అంశాలను స్వీకరించి, ప్రతికూలమైన అంశాలను విసర్జిస్తాము. **'కరిష్యే వచనం తవ'**–ఇక నుంచి మీ మాటనే వింటాం – మీ బాటనే పయనిస్తాం. సద్గురునామస్మరణలో మా జీవితాలను శోభప్రదంగా మలుచుకుంటాం. అవగతమవుతోంది ప్రభూ! **'గురోఃప్రసాదా దన్యత్ర నాస్తి సుఖం మహీతలే'**–మీ అనుగ్రహమునకు దూరంగా ఈ ప్రపంచంలో సుఖమన్నది ఎక్కడా లభించదన్నది. మీరు పలికిన మాటలనే బాటలుగా మలుచుకుంటాం– మీ మాటల వెనుక అంతరార్థాన్ని ఆలకించే ప్రయత్నం చేస్తాం– ఆలకిస్తూ ఆచరిస్తాం– ఆచరిస్తూ ఆలకించి తరిస్తాం. తపన మాది – దీవెన మీది.

గురుబంధువులు

## అంతుపట్టదు ఈ బంధం - అనుగ్రహమే జీవిత పర్యంతం

ఈ బంధానికి ఏ క్షణము ఆద్యమో అంతుపట్టదు. భగవంతుడే బాంధవునిగా వచ్చి బాధలను లేకుండా చేస్తున్నారు. అక్కున చేర్చుకున్న క్షణమే, భక్తుల 'ఆలోచనలకు – ఆయువు తీర్చి', 'అవసరమే – అభయం'గా అనుగ్రహిస్తున్నారు. బాబాను చూడాలన్న తలంపు కలిగిన క్షణమే బిడ్డ జ్వరమనే భారాన్ని సాయిపై వేసి బయలు దేరాడు, తనకు ఆకలి అవుతుందన్న విషయం గమనించి అలమటిస్తున్న సాయి ప్రేమకు దాసోహయ్యాడు, ఆర్థిక ఇబ్బంది కల్గకుండా ఉండేందుకు శిరిడీకి దీక్షిత్‌తో కలిసి రమ్మన్న బాబా మాటకు బద్ధుడయ్యాడు, తనకు అన్ని రకాలుగానూ ఇబ్బందైనా ఇంటిని నిర్మించుకోమన్న సాయిమాయి మాటకు కట్టుబడ్డాడు –పురందరే. ఆలోచన–బాబాది, నిమిత్తమాత్రునిగా ఆచరణ –పురందరేది. ఇలా తన జీవితంలోని ప్రతి మజిలీలోనూ లీలా వినోదం బాబాదే! చివరికంటా గమ్యం చేర్చే సద్గురునాథుడు ఈ గురుబంధువును కూడా అదే క్రమంలో జీవిత పర్యంతం తోడుండి సద్గురు లీలా వినోదంతో అనుగ్రహమోదాన్ని కలుగచేస్తున్నారు. **కడదాకా తోడుండి కాచుకొనే సద్గురుమూర్తికి మరొక్కసారి సమార్చన చేసుకుంటూ....**

గురుకృప.







పూజ్య గురుదేవులు శ్రీ సాయినాధుని శరత్‌బాబూజీ గారి పాదపద్మములకు నమస్కరిస్తూ, గురుదేవులు నాకు ఇచ్చిన అనుభవములను మీ అందరితో పంచుకుంటున్నాను. నా పేరు రామయ్య. మా స్వగ్రామం సంగంజాగర్లమూడి. నేను ఉద్యోగరీత్యా కురుమద్దాలి (కృష్ణాజిల్లా) లో ఉంటున్నాను. నాకు 1992లో టైఫాయిడ్ జ్వరం రావడంతో ఒక నెల సెలవు పెట్టాను. హాస్పిటల్‌లో 20 రోజులు ఉన్నాను. ఆ తరువాత సెలవులు ఉండటంతో జాగర్లమూడి వెళ్ళటం జరిగినది. అప్పుడే అక్కడ సత్సంగం ప్రారంభించారు, ప్రతి సోమవారం జరిగేది. నేను ఉన్నప్పుడు సత్సంగానికి వెళ్ళటం జరిగింది. అయితే నేను రేపు వచ్చేస్తాను అనగా, ఆ రాత్రి సత్సంగం నుంచి వస్తూ చాలా బాధ పడ్డాను. ఇక్కడ ఇంత ఆనందంగా ఉందే, నేను అక్కడికి వెళితే ఈ ఆనందం ఉండదు కదా అని బాధ పడుతూనే కురుమద్దాలి రావడం, మెల్లగా ఇక్కడ భజనలలో పాల్గొనటం జరిగింది. అలా భజన సమాజం తరపున ఎక్కడకు పడితే అక్కడకు భజనలకు తిరగడం, అంటే వారంలో ఆరు రోజులన్నా కనీసం ఏదో ఒకచోటకు భజనకు వెళుతూ ఉండేవాడిని. ఇలా వెళ్తుంటే నా తల్లిదండ్రులు, అక్క, తమ్ముడు, నా భార్య అందరూ బాధ పడుతూ ఉండేవాళ్ళు. పిల్లలేమో చిన్నవాళ్ళు, ఆవిడను వదిలి రోజూ భజనలకు వెళ్తున్నాడు, వాడ్ని అలా వెళ్ళకుండా చూడమని గురువుగార్ని అడిగేవారట. అయితే ఈలోపు 1996 గురుపూర్ణిమకు షిరిడీ వెళ్ళి వచ్చాక, గురువుగారి అనుమతి, ఆశీస్సులతో మా ఇంట్లో సత్సంగం మొదలుపెట్టినాము. ఆరోజు నుండి ఈ రోజు వరకు ఎలాంటి ఆటంకం లేకుండా వచ్చినంత మందితో సత్సంగం జరుపుకుంటున్నాము. అలా భజనలకు తిరగడం మానివేసి వారం వారం మా ఇంట్లోనే సత్సంగము, భజన చేసుకుంటున్నాము. ఒకసారి షిరిడీ వెళ్ళినపుడు గురువుగారు కొబ్బరికాయ ఒకటి ఇచ్చి దానిని నీవు సత్సంగంలో పెట్టుకో అన్నారు. దానిని అలాగే సత్సంగంలో ఉంచడం జరిగినది. మాకున్న ఆర్థిక ఇబ్బందులను గురువుగారికి ఉత్తరాల ద్వారా తెలియపరచుకునేవాడిని. అయితే ఒకరోజు మా డైరెక్టరు గారు నన్ను పిలిచి రామయ్యా అమ్మాయి ఏం చేస్తుంది, ఖాళీగానే ఉంటుందా! అని అడగటం నేను ఖాళీగానే ఉంటుందండి అని చెప్పటం, అయితే మన ఆఫీస్‌లో క్యాషియర్‌గా వేద్దాము పంపమని అనడం జరిగింది. అలా నా ఆర్థిక ఇబ్బందిని తీర్చారు గురువుగారు. అదేకాదు మా అబ్బాయి రవీంద్ర ప్రసాద్ 10వ తరగతి పాస్ కాదేమో అని చాలా భయపడ్డాము. అయితే మా కుటుంబం మొత్తం వాడి గురించి గురువుగార్కి చెప్పుకునేవాళ్ళం. అయితే క్రిందటి జనవరి మొదటి తారీఖు షిరిడీ వెళ్ళాము. గురువుగారు వస్తారని ఎంతో ఆశతో ఎదురు చూశాము. అయితే గురువుగారు కూర్చునే దయాన్ (సాయి యానాలో) శుభ్రంగా కడిగి తుడిచే అవకాశం నాకు, తమ్ముడికి గురువుగారు కల్పించడం జరిగింది. ఆరోజే తమ్ముడు నీ దరిద్రం పోయింది. ఇక నుండి









ప్రశ్నావళి నన్ను వదలివెళ్లింది. ఏ ప్రశ్నలైతే ఇప్పటి వరకు నన్ను ఇబ్బంది పెట్టాయో, అవన్నీ ఇప్పుడు అడిగినా, అడగకపోయినా అప్రస్తుతాలని అన్పించాయి. ఏదో ఒక ప్రవాహంలా శాంతి, ఆనందాలు నా చెంత సాగిపోతున్నాయనిపించింది. ఒక గొప్ప శాంతి నా అంతరాంతరాలను తాకింది. అస్తవ్యస్త ఆలోచనలతో అల్లాడుతున్న నా మనసుకు ప్రశాంతత చేకూరింది." – ఎలా అనువదించినా బ్రంటన్ మహాశయుని మాటల్లోని అర్థ గాంభీర్యాన్ని ఎవ్వరూ అందించలేరు.

భగవాన్ సన్నిధిలో అలా చిత్తశాంతిని అనుభవిస్తున్న ఆయనకు ఎట్టి ఇబ్బంది లేకుండా అదే స్థితిలో రెండు గంటలు గడిచిపోయాయి. ఇప్పటి వరకు ఒకదానికొకటిగా పెనవేసుకొని, పెనుభూతంలా మారిన ప్రశ్నలన్నీ వాటి దారి అవి చూసుకోగా, ఒక క్రొత్త ప్రశ్న ఉదయించింది బ్రంటన్‌కు. అదేమిటంటే **"పుష్పరాజము తనయొక్క రెక్కల ద్వారా తన సౌరభాన్ని వెదజల్లినట్లు, ఈ మహర్షి ఆధ్యాత్మిక సౌరభాలను ఈ జగత్తుకు అందిస్తున్నారా?"** అని. ఇంకా కొంచెం తియ్యదనాన్ని బ్రంటన్ మాటల్లో రుచి చూద్దాం.

"నాపై ఏదైనా రేడియో ధార్మికత పనిచేసో, లేక ఏదైనా ఒక తరంగ ప్రభావము పనిచేసో, నాకు చిత్తశాంతినిస్తోందేమో, లేదు – ఈ చిత్తశాంతి మహర్షి సన్నిధాన ప్రభావమే! అయితే! వారు మాత్రం ఈ నా ఉనికిని కూడా గమనించినట్లు లేరు."

క్షమించాలి! గురు సన్నిధాన ప్రభావాన్ని ఎంత వర్ణించినా తనివితీరడం లేదు. బ్రంటన్ మాటలే కాదు, సద్గురు సన్నిధానాన్ని వర్ణించడానికి, శ్రుతులు, స్మృతులు కూడా మూగపోతాయి. వర్ణనలకు అందదు ఈ మధురానుభూతి. – అనిర్వచనీయం సద్గురు సన్నిధాన మధురస్మృతి.

భగవాన్ చెంత చేరిన బ్రంటన్ మహాశయుడు ఎన్నో ప్రశ్నలను భగవాన్‌ను అడుగుతారని ఆశిస్తారు అక్కడివారు. చాలా సమయం ఈ నిశ్శబ్దాన్ని భరించిన తరువాత, అక్కడి భక్తుల్లో ఒకరు లేచి వచ్చి బ్రంటన్‌ను అడుగుతారు, "మీరు ఏ ప్రశ్న అడగదలచుకోలేదా?" అని. ఆ సమయంలో బ్రంటన్‌కు కలిగిన భావన "బహుశ నన్ను మహర్షి వద్దకు తోడ్కొని వచ్చిన నా మార్గదర్శి సహనం కోల్పోయాడనుకుంటా! లేకపోతే పాశ్చాత్యుడనైన నేనే సహనం కోల్పోయాననుకున్నాడా! అయ్యో – నా స్నేహితుడా – నిజంగా నేను మీ గురువును ప్రశ్నించాలనే వచ్చాను. కానీ, ఇప్పుడు నేను శాంతి జలధిలో ఓలలాడుతున్నాను. ఈ సమయంలో ప్రశ్నలతో నన్ను నేను ఎందుకు బాధించుకోవాలి. ఇప్పుడే నా జీవన శాంతి నౌక లంగరు వదలి ఒక గొప్ప ప్రయాణానికి ప్రారంభమవుతుంటే, మీరు నన్ను మళ్ళీ ఈ లౌకిక ప్రపంచమనెడి రేవుకు లాక్కొద్దామనుకుంటున్నారా?"

ఇంతలో ఆ హాలులోని నిశ్శబ్దపు వాతావరణంలో భక్తుల మాటల మధ్య ప్రశాంతత చెదురుతుంది. అదే సమయంలో మహర్షి శారీరకంగా బ్రంటన్ వంక చూస్తారు. "గోధుమ వర్ణంలో మెరుస్తున్న వారి నయనాలతో ఒకటి రెండుసార్లు పరికించి చూసారు. తలకూడా అలా మెల్లమెల్లగా కదులుతూ వారి దృష్టి క్రింద కూర్చున్న వారి వంక పడింది. కొన్ని క్షణాల







బ్రిటీష్ దేశస్థులైన **పాల్ బ్రంటన్** 1930వ సం॥న భారతదేశానికి విచ్చేస్తారు. తార్కిక వాదియైన తాను భారతదేశమంతా తిరిగి మహాత్ములను, సాధువులను, యోగి పుంగవులను దర్శించ అభిలషించి, చివరకు మద్రాసు నగరానికి చేరతారు. అక్కడ అప్పటికే భగవాన్ ఒక 'మిష'గా సుబ్రహ్మణ్య అనే ఒక సాధకుడ్ని బ్రంటన్ మహాశయుని వద్దకు చేర్చుతారు. బ్రంటన్‌కు గల సందేహాలనన్నీ తన గురువు అయిన 'మహర్షి' తీర్చగలరని చెప్పినా విన్పించుకోరు బ్రంటన్. చెంగల్పట్టులో విడిది చేసిన నడయాడే దైవమైన చంద్రశేఖర సరస్వతీ స్వామిని దర్శించగా, బ్రంటన్ గారిని సరియైన మార్గంలో నడిపింప గలవారు 'మహర్షే'నని, 'మహర్షిని' దర్శించిగాని ఉత్తర భారతానికి వెళ్లొద్దని సూచిస్తారు. మద్రాసు చేరేసరికి మహర్షి వద్దకు తీసుకు వెళ్లడానికి సుబ్రహ్మణ్యం గారు సంసిద్ధులుగా వున్నారు. అలా బ్రంటన్ మహాశయుడు 'తిరువణ్ణామలై' ప్రయాణమవుతారు.

అవతార పురుషుల జననం, జీవితం, చేతలు దివ్యత్వంతో కూడుకున్నవి. వారి చెంత గడచిన ప్రతీక్షణము మనకు ఒక మధురానుభూతియే. వారి నోటి వెంట వెలువడిన ప్రతీ మాట మనకు సుమధుర ప్రసాదమే! బ్రంటన్ మహాశయుని ప్రథమ దర్శనమును అవలోకిస్తే, **సద్గురు సందర్శనమే జీవితపు చరమ ఉపదేశమన్నది** నిర్వివాదంశంగా తోస్తుంది. దీన్ని గూర్చి ఆయన మాటల్లోనే మనం ఆనందించగలం.

"పెద్దదైన హాలులో గోడకు చివరగా, కిటికీ ప్రక్కన వేసి ఉన్న దివాన్‌పై మహర్షి ఆసీనులై ఉన్నారు. వారిపై పడుతున్న వెలుతురులో మహర్షిని నఖశిఖపర్యంతం నేను గమనించుకోగలిగాను. వారి తల కూడా కదలడం లేదు. వారి యొక్క వీక్షణాన్ని ఆశించిన నేను వారికై తెచ్చిన పండ్లను అక్కడ ఉంచాను. మెల్లగా వెళ్లి కిటికీ వద్ద కూర్చున్నాను."


మహర్షి యొక్క రూపును, వైవిధ్యాన్ని దర్శించి మహర్షిలో భారతీయుని కన్నా ఐరోపా దేశస్తుని లక్షణాలే పెక్కుగా కన్పించాయంటారు బ్రంటన్ తన మొదటి అనుభూతిలో. ఆ మధుర క్షణాల వర్ణన బ్రంటన్ బాణీలో "నిమిషాలు ఎటువంటి సందడి చేయకుండా గడచిపోతున్నాయి. ఆశ్రమంలోని గడియారం ప్రకారం అప్పటికే అర్ధగంట గడచింది. మెల్లగా అది గంటకు చేరుకుంది. అయినా ఏ వ్యక్తి కూడా మాట్లాడ ప్రయత్నించలేదు. నేను కూడా నా యొక్క ఉనికినే మరచి, ఒక అవ్యక్తమైన స్థితికి వచ్చాను. అయితే నా హృదయఫలకంలో ఆ **'మౌనరూపం'** అలా నిలిచిపోయింది". భగవాన్ సన్నిధానంలో ప్రవాహంలా వారిని గూర్చిన సందేహాలు వెల్లువెత్తుతాయి బ్రంటన్‌కు. అన్నిటినీ వారి సన్నిధాన ప్రభావం రూపుమాపుతుంది. మరల బ్రంటన్ మాటల మధుర ప్రవాహంలోకి వెళదాం.

"ఎలా అయితే ఇనుప ముక్కలను అయస్కాంతం ఆకర్షిస్తుందో అలా, ఏదో తెలియని ఒక ఆకర్షణ శక్తి ఈ మహాత్మునిలో ఉంది. నేను నా యొక్క దృష్టిని ఏ ఇతర అంశంవైపు మరల్చుకోలేకపోయాను. నన్ను మహర్షి పట్టించుకోలేదన్న చింతస్థానే వారి యొక్క ఆకర్షణ నన్ను అణువణువు ఆక్రమించింది. ఎంతో నిర్దిష్టంగా నేను మహర్షిని అడగాలని రూపొందించిన

రసస్పందన









నీకు అన్ని విధాలా దశ తిరిగింది పోరా! అనడం, మేమంతా నవ్వుకొని ఆనందించడం జరిగింది. అలాగే మా తమ్ముడు విషయంలో కూడా నాకు ఎంతో ఆనందాన్ని ప్రసాదించారు గురువుగారు. జనవరి 14,15 తేదీల్లో గురువుగారు హైద్రాబాద్, పరకాల రావడం, వారిని దర్శించుకోవడం జరిగింది. మా వాడ్ని చదవకుండానే 10వ తరగతి పాస్ చేయించమని కోరుకోలేదు. ఎలాగైనా సరే వాడికి చదువు మీద శ్రద్ధ కలిగేలా ఆశీర్వదించండి, 10వ తరగతి ఫస్ట్‌క్లాస్‌లో పాస్ చేయించండి, అని కోరుకోవడం జరిగింది. అయితే గురువుగారు మేమంతా అనుకోని విధంగా 427 మార్కులతో ఫస్ట్‌క్లాస్‌లో పాస్ చేయించారు. అలా గుడ్లవల్లేరు (పాలిటెక్నిక్)లో చేర్చడం జరిగింది. నా జీవితంలో నేను ఇల్లు కట్టుకోగలనని అనుకోలేదు. అలాంటిది మాకు అనుకోని విధంగా ఇల్లు కట్టించి ఇచ్చారు. ఆ టైంలో నా తల్లిదండ్రుల, నా కుటుంబ సభ్యుల కళ్ళలోని ఆనందాన్ని నేను మాటలలో చెప్పలేను. ఎందుకంటే సొంత ఇల్లు లేదే, అద్దెకిచ్చిన వాళ్ళు ఇబ్బంది పెడుతున్నారే అనే బాధ ఎక్కువగా ఉండేది. అలాంటిది గృహప్రవేశం రోజున మా కుటుంబ సభ్యులందరి ఆనందాన్ని మాటలలో చెప్పలేము. అలా గురువుగారు ఎప్పుడు ఏది అవసరమో అది ఇస్తూనే ఉన్నారు. షిరిడీలో క్యాంటిన్ తీసుకుందామనే మా ఆలోచనను నరేంద్రగారి ద్వారా గురువు గారికి చెప్పి మాకు గురువుగారి ఆశీస్సులు కావాలి అని అడిగితే అప్పుడు గురువుగారు ఇలా అన్నారట– ఎందుకయ్యా వాళ్ళు ఇక్కడకు వచ్చి ఈ వ్యాపారాల్లో పడిపోయి బాబాకు దూరం కావడం, అక్కడ హాయిగా బాబా నామం చెప్పుకుంటూ, షిరిడీని ఒక పవిత్ర క్షేత్రంగా భావిస్తూ వచ్చి బాబాను దర్శించుకొని ఆనందంగా వెళ్తున్నారు. వాళ్ళకు కావాలంటే బాబా అక్కడే ఇస్తారు. (అంటే డబ్బు గురించి బాబానే ఇస్తారు అన్నారట) అలాగే నేను షిరిడి నుండి వచ్చేటప్పటికి నెలకు 200 రూ॥లు జీతం పెంచడం జరిగినది. నేను ఎప్పుడైనా సరే బాబా దర్శనం, మీ దర్శనానికి రావాలంటే ఎటువంటి ఇబ్బందులు రానీయవద్దని కోరుకున్నాను గురువుగార్ని. అనుగ్రహంతో ఆదరవుగా నిలుస్తున్న గురుదేవులకు నేనెంతో ఋణపడి వుంటాను.

– మీ గురుబంధువు
**రామయ్య,** కురుమద్దాలి.

**'బాబా బాబా' అని నీ గుండెలోతుల నుండి పిలువు. నీ హృదయంలో దాచుకున్న వేదనలు, కోరికలు ఆ పిలుపు గుండా బయట పడేటట్లు పిలవాలి. అదే 'భజన'**
**-పూజ్యశ్రీ బాబూజీ**

అంతుపట్టని ఈ బంధం - అనుగ్రహామే జీవిత పర్యంతం







## ఆనందం - ఈ అనుబంధం

"నా భక్తుడు ఎంత దూరాన ఉన్నా - పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కొన్నట్లు - రకరకాల మిషల మీద నేనే వారిని నా దగ్గరకు రప్పించుకుంటాను. ఎవరూ వారంతట వారుగ నా దగ్గరకు రారు!" ఈ వాక్యం సాయి జగత్తులో ఓలలాడే భక్తులకు అనుక్షణం అనుభూతికొచ్చే నిత్య నిరూపణం. చందోర్కర్ మిషగా హేమాడ్పంత్, ఆయీ, నూల్కర్, దీక్షిత్..., దాసగణు హరికథ పాటల మిషగా సాయిబాటలో పురందరే!...

...ఇలా వారు తమకు శ్రేయోదాయకమని నమ్మిన మార్గాన్ని ఎందరికో దర్శింపచేశారు, భక్తకోటిలో చరితార్థులై ధన్యతనొందారు ఈ 'మిష'లు. సద్గురు అనుగ్రహ కడలి మాత్రమే వీరిని సాయిమాయి చెంతకు చేర్చిందని అవగతమవుతుంది, ఆ అనుగ్రహ కడలి సొగసుకు ఒడలు పులకరిస్తాయి. అలా కమల్ అనే స్నేహితుడు మిషగా ఈ యువ గురుబంధువు బాబా చెంతకు చేరాడు. తాను పి.జి. చేసే సమయంలో, సాయి అవ్యాజ ప్రేమికుడైన కమల్ పరిచయమయ్యాడు ఇతనికి, తరచుగా ఇతనితో బాబా గూర్చి చదవమని, ఆరతులు వినమని, వారి లీలలను చెప్తుండేవాడు కమల్. 'కమల్' 'పారాయణ' చేసే సమయంలో ఈ గురుబంధువుతో సహా వాళ్ళ రూమ్‌లో ఎంత అల్లరి చేస్తున్నా కమల్‌కు 'ఎరుక' ఉండేది కాదట. ఇలా తరచుగా బాబా గురించి చెపుతూ ఉండే కమల్ తన స్వగ్రామంలో బాబా మందిర ఆరతుల కేసెట్ రిలీజ్ కోసం వెళ్ళి, ఊహించని రీతిలో చనిపోయాడు. కమల్‌కు బాబా పట్ల ఉన్న అవ్యాజ ప్రేమను చూసి, అప్పటి నుండి బాబా చరిత్ర చదవడం, బాబా మందిరాలకు, ఆరతులకు వెళ్ళడం... అలా అలా బాబాకు బద్ధుడయ్యాడు ఈ గురుబంధువు. మరి బాబూజీ చెంతకో! అందుకు కూడా ఒక స్నేహితుడే 'మిష'. చేరిన తీరు, పులకరించిన తనువు, వారి బిడ్డనన్న భావన, ఆ అనుబంధంలో ఉన్న ఆనందం... అదే ఈ అనుభవం.

నాపేరు రాఘవేంద్ర. 1998వ సంవత్సరంలో నేను నా ప్రాజెక్టు వర్క్ కోసం హైదరాబాద్‌లో ఉన్నాను. క్రిస్మస్ సెలవలకు నేను, నా స్నేహితుడు వెంకట్ కలిసి షిర్డి వెళ్ళాము. వాడు నాతో "ఇక్కడ బాబూజీ అని ఒక గొప్ప మహాత్ములున్నారు. వారి దర్శనం చేసుకుందామని" అంటే, అక్కడ ఉండి డిసెంబరు 25వ తేదీ 1998వ సంవత్సరాన వారు సాయి నామ సంకీర్తనలో పాల్గొనడానికి వచ్చినపుడు మొదటి సారి దర్శించుకున్నాను. వారు అందర్నీ చూస్తూ ధ్యానస్థమయినా, నాకు నా వైపు వారు కొంతసేపు వారి దృష్టిని నిలిపినట్లు అన్పించింది. ఆ కృపాదృష్టి ఫలితం నాకు ఆ క్షణాన అవగతం కాలేదు. మొదట్లో శ్రీ బాబూజీ అంటే నాకు అంత ఇష్టత ఉండేది కాదు. నాకున్న సందేహాలను 'వెంకట్'తో చర్చించేవాడిని. కొన్ని సమన్వయ పడేవి కావు. ఆ తర్వాత బాబాపై వారి రచనలు, ఆడియో క్యాసెట్స్‌లో వారి సత్సంగాలు విని ఎంతో ఆనందించాను. వారికి బాబా పట్ల ఉన్న అనన్య ప్రేమ, వారి ఆచరణను వారు వ్యక్తీకరించిన తీరు నన్ను ఎంతగానో ఆకర్షించాయి. వారి రచనల్లో 'ఒకే దైవం... ఒకే ధ్యేయం... ఒకే మార్గం...', 'సాయివంటి దైవంబు లేడోయి, లేడోయి', 'సాయి ఊసే సాయి ధ్యాసే లేదు లేదిక వేరే బాట' వంటి ఆణిముత్యాలు నన్ను ఆ ఆనందపథం వైపు మళ్ళించాయి. వారి పట్ల అంతగా ఇష్టత చూపని నేను కేవలం వారి దర్శనం కోసం 2000 సంవత్సరంలో









## రస స్పందన

ఈ ఇలలో భగవంతుడు మానవ రూపం దాల్చి అవతరించినపుడు, దేవతామూర్తులు, యోగులు, ఋణానుబంధువులు వారితోపాటు వేంచేస్తారు. వారు సలిపే దివ్య లీలలను ప్రకటించి ఆయన అవతారకార్య సాఫల్యతలో తోడ్పడే 'మిష'లుగా కొందరు జన్మిస్తారు. ఒక చీమ ఏనుగు శక్తిని ఎలా అవగతం చేసుకోలేదో అలాగే జన సామాన్యం సర్వాంతర్యామీ, సర్వ శక్తిమంతుడూ, సర్వజ్ఞుడు అయిన ఆ సద్గురునాధుని అవగతం చేసుకోలేరు. **'యస్య దర్శన మాత్రేణ మనసః స్వాత్ప్రసన్నతా'** అన్న శాస్త్ర వాక్యానికి భాష్యమా అన్నట్లు దివ్యగుణ సంపన్నులైన భక్తులు అవతార పురుషుడైన సద్గురునాధుని చెంత చేరిన క్షణమే, పొందిన ప్రశాంతతను ఆస్వాదించి, ఆనంద సంద్రంలో మునకలేస్తూ, చిత్తశాంతినిచ్చిన సన్నిధే గురుసన్నిధి అన్న మహిత వాక్య స్మృతిపథంతో వారితో ఒక విశిష్ట భాంధవ్యాన్ని ఏర్పరచుకుంటారు. సద్గురునాధుని చెంత చేరి వారి నిర్దేశకత్వంలో తమ పాత్రా, లక్ష్యము ఏమిటో గ్రహించి ప్రతి ఒక్కరూ ఆ దివ్య నాటకంలో పాత్రోచితంగా నటిస్తారు. 'పిచ్చుక' ఎక్కడ ఉన్నా, ఏం చేస్తున్నా, సద్గురునాధుడు అవసరమనుకున్న క్షణాన ఆయన పదముల చెంత పువ్వులా చేరవలసిందే! సద్గురుమూర్తి యొక్క అనుగ్రహ సౌరభాలను పంచవలసిందే! ఇదంతా గురుకృపే సుమా! గురువు గూర్చి తలపోయడం గురుకృపే, గురువు గూర్చి వ్రాయడం గురుకృపే, గురువు గూర్చి ఆలోచన గురుకృపే! - అంతెందుకు, గురువుకు సంబంధించిన ఏ ప్రక్రియైన 'గురుకృప' లేనిదే అసాధ్యం. Thinking of the guru is **grace**, remembering the guru is **grace**, writing about the guru is **grace** - none of this would be possible without the **grace** which is identical with the guru. మహాత్ముని చెంతకు చేరిన జీవులన్నీ చరితార్థమవుతాయి. మంచి చెడుల మీమాంసలేక, భగవంతుని గూర్చి అసలు తలపోయని ఈ యుగంలో ఆ అవతారమూర్తిని చేరి భగవదానుభూతిని, అంతులేని ఆనందాన్ని, అపారమైన సద్గురు అనుగ్రహాన్ని పొంది, వారు పొందిన ఆ అనుభూతిని అందరికీ పంచే ప్రయత్నం చేస్తారు. అట్టి భక్తులచే కూర్చబడిన మహాత్ముల సజీవ చిత్రణలు రాబోయే తరాలలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. మాటలకందని మహితమూర్తి యొక్క పరిపూర్ణత్వాన్ని కొంతవరకు మనకందించి మదికి ఊరటనిస్తాయి. సద్గురునాధుని అనంత వైభవాన్ని ఈ భక్తులు మనకెలా అందించగలుగుతున్నారు. సద్గురు సన్నిధానం - అంతులేని ఆనందపు జలపాతం - చిరుజల్లు కోసం తపించిన వ్యక్తి, తడిసి, తడిసి ముద్దయి, భావపారవశ్యపు మధుర స్మృతులను, మంచిగంధం వంటి సద్గురు అనుగ్రహాన్ని జోడించి మనకందిస్తారు. ఈ అంతులేని ఆనందపు స్మృతులనే మనం ఇప్పటి వరకు ప్రధాన్, నాగమ్మగారు, సదాశివ జోషి వంటి భక్తుల గాధల రూపంలో ఆస్వాదించాం. ఆ కోవలో ఈ పరి బ్రిటీష్ గ్రంథకర్త అయిన **బ్రంటన్** మహాశయుని గూర్చి అవధరిద్దాం.





ఒక్కటే బాట - అభయమే ప్రతిపూట

## పథమునే తెలిపేటి పదములే చదివి

నా భార్యకు షుగరు. కొద్ది రోజుల తరువాత తగ్గింది. ఆ షుగరులో ఉన్నపుడు ఇంటి పనులు చేసుకోలేక ఒక వారం ఎక్కడికైనా వెళ్లాలనుంది అని అనుకుంది. మేము ఎక్కువ ఎక్కడికి వెళ్లం. వెళ్తే షిరిడీనే. కారణం ఆర్థిక పరిస్థితి. మరురోజు బాబా భక్తుడు ఒకరు నా దగ్గరకు వచ్చి మీ ఇద్దరూ షిరిడీ వెళ్లాలి, నా కోరిక అన్నాడు. మరురోజు రూ. 2000/- లు కవరులో పెట్టి ఇచ్చాడు. ఈ విషయం కూడా ఎవరికీ చెప్పద్దు అని వెళ్లాడు. తరువాత తెలిసింది ఆయన బర్త్‌డేకి ప్రతి ఏటా 4గురిని షిరిడీ పంపుతాడని. నాకు వెళ్లడానికి షాపులో పర్మిషన్ దొరికింది. 4 గంటలకు బుషావల్ చేరడానికి నవజీవన్ ఎక్స్‌ప్రెస్ ఎక్కినాము. నా భార్యకి షుగర్ వల్ల కాసిని చపాతీలు తీసుకు వెళ్లాము. కూర కూడా ఏమీ లేదు. తెల్లారి ఉదయం 8గం॥లకు బుషావల్ లో దిగాము. ఆకలి బాగా వేస్తోంది. రొట్టెలు గట్టిగా ఉన్నాయి. కూర ఏమీ లేకుండా ఏమి బాగుంటాయి అనుకున్నాము. పావుగంటలో అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్ వచ్చి ఆగింది. దానిలో నుండి 100కి పైగా సిక్కులు వారి గురువుగారితో బండి దిగి, వాళ్ళ గురువుగార్ని ప్లాట్‌ఫారంపై ఆసనం వేసి కూర్చోపెట్టారు. చాలా తేజోవంతంగా ఉన్నారు. 30సం॥లు ఉంటాయి. ఆయన దగ్గరే 2 డ్రమ్ముల నిండా పెసరపప్పుతో చేసిన కూర, కొన్ని వందల సజ్జ, జొన్నలతో చేసిన రొట్టెలు వున్నాయి. స్టేషన్‌లో ఉన్న వారందరికి ఆయన భక్తులు కూర, రొట్టెలు ఇస్తున్నారు. మాకు కూడా కొన్ని రొట్టెలు, కూర ఇచ్చి, 'ప్రసాద్ ఖావ్' అని వెళ్లి పోయాడు. ఆ రొట్టెలు రోజూ ఇంట్లో తినేవే. కూర, రొట్టెలు చూచి నా కళ్ళు చెమర్చాయి. మా ఆకలిని గ్రహించి, నా భార్య రోజూ తినే రొట్టెలే గురుదేవులు ఏర్పాటు చేశారు. అవధిలేని వారి కరుణకు 'సిగ్గుతో క్రుంగిపోవాలనే' నిత్య ప్రార్థన గుర్తుకొచ్చింది. 2గం॥లకు షిరిడీ వెళ్లి, బాబా గురుదేవుల దర్శనం చేసుకున్నాం. ఇలా, ఎన్నో దివ్యానుభవాలను మాకు ప్రసాదించారు. గురుకృపకి పాత్రులను చేశారు. వారిని నమ్మిన వారి వెంట ఉండి, రక్షిస్తారని మా అనుభూతులు మాకు అనుభవాన్నిచ్చాయి.

– బి. ప్రసాద్, తెనాలి.

గురుబంధువులు తమ అనుభవాల్ని Internet ద్వారా పంపడానికి
**leelas@guruji.org** కి mail చేయగలరు.

**మీ అనుభవాలు, పత్రికకు మీరిచ్చే సలహాలను సాదరంగా ఆహ్వానిస్తుంది "గురుకృప"**
'గురుకృప' - 22-1-50, జి.వి.కాంప్లెక్స్, గాంధీచౌక్, తెనాలి - 522 201
'గురుకృప' - సాయి వరప్రాసాదం, సత్యనారాయణ వీధి, రామలింగేశ్వరపేట, తెనాలి - 522 201

ఇంటర్‌నెట్‌లో "గురుకృప" - Visit : **www.guruji.org**





## అంతటా నిండిన ఆరూపు చూసి

తిరుపతి సాయి విగ్రహ మొదటి పూజకు వెళ్ళడం జరిగింది, గురుదేవులను దర్శించుకొని తిరుమలకు వెళ్ళకుండానే తిరిగి వచ్చేసాను. సహజాతి సహజంగా జరిగిన ఈ సంఘటన, తర్వాత శిరిడీ వెళ్లాలని తరచుగా అన్పించడం, సత్సంగాలకు వెళ్ళడం, బాబా గురించే చదవడం ఇలా నన్ను సహజంగానే వారు సాయిధ్యాసలో ఉంచారు.

గమనించుకున్నాను. ఇదంతా బాబూజీ కృపాదృష్టి ఫలితమేనని అవగతమయ్యింది. అందుకు బాబూజీ షిరిడీలో మాతో చేసిన సత్సంగ భాషణంలోని మాటలే సజీవ సాక్ష్యాలు.

"మీకందరికి బాబా అనే లక్ష రూపాయలు ఇచ్చా! ఊరకే నేను ఉదాహరణకు చెప్పడం కాదు.", "దాన్ని అజాగ్రత్తగా పారేసుకుంటారా! జాగ్రత్తగా తడుముకుంటూ, చూసుకుంటూ పోతారా! మీరే ఆలోచించుకోండి" అని స్పష్టంగా అన్నారు.

గురుదేవుల సత్సంగాన్ని కేసెట్స్‌లో విని ఆనందిస్తున్నప్పుడు ఒక్కసారైనా ఆ మహనీయుని సత్సంగంలో పాల్గొనే అవకాశం వస్తుందా అని అనుకునేవాడిని! షిరిడీలో కొన్ని రోజులుండి, గురుస్థాన్‌కు ప్రదక్షిణలు చేసి, హైదరాబాద్‌కు తిరిగి వచ్చాను. ఆ రోజు సత్సంగానికి వెళ్తే యూత్‌ను గురువుగారు అరుణాచలం రమ్మన్నారని తెలిసింది. నేను కూడా వస్తానంటే 'నువ్వెవరు' అన్నారు. అప్పుడు ఉమా అనే గురుబంధువు ఇతను రెగ్యులర్‌గా సత్సంగానికి వస్తాడనడంతో, నేను కూడా అరుణాచలం బయల్దేరాను.

జూన్ 17వ తేదీ హైదరాబాద్ నుండి బయల్దేరి 18వ తేది ఉదయం 8 గంటలకు అతిథి ఆశ్రమం, తిరువణ్ణామలై చేరాము (16 మంది). కాలకృత్యాలు తీర్చుకొని 10 గంటలకు సత్సంగం హాలుకు వెళ్ళాము. ఆ ప్రశాంతమైన వాతావరణం గురు సన్నిధిలోని ఆనందాన్ని ఇంకొంత ఇనుమడింపచేసింది. ఎస్.వి.ఎల్ గారు వచ్చి కళ్ళతోనే పలుకరించారు. నరేంద్రగారు వచ్చి ఇక్కడ ఎందుకు కలుసుకున్నాం, ఇక్కడ ఏమేమి చేయాలి, ఎలా ఉండాలి అనే అంశాల గురించి పిల్లలందరికి చెప్పారు.

సాయంత్రం సత్సంగం తర్వాత, 8 గంటలకు గురువుగారు వచ్చి బాబాకు నమస్కారం చేసుకొని అందరినీ ఒకసారి చూసి ధ్యానస్తమయ్యారు. చల్లని గాలి, ప్రశాంత వాతావరణం, వెనుక అరుణగిరి, ముందు మూర్తీభవించిన ఆనందం... అలా షుమారు 10 నిముషాల తరువాత గురుదేవులు వారి హృదయంపై కుడిచేయి పెట్టి మెల్లగా లేచి నమస్కరించుకుని ఇంట్లోకి వెళ్ళిపోయారు. తర్వాత అందరం కలిసి గిరి ప్రదక్షిణానికి వెళ్ళాం. 19వ తేదీన రమణాశ్రమం, స్కందాశ్రమం, విరూపాక్ష గుహ చూసాం. గురుదేవుల సత్సంగం కేసెట్ ఒకటి విని, భోజనం చేసి సాయంత్రం సత్సంగం తర్వాత గురుదేవులను దర్శించుకున్నాం. ఆ రాత్రి పూండీకి వెళ్ళాం. ఎస్.వి.ఎల్. గారు అక్కడి విశేషాలను చక్కగా మాకందరికీ చెప్పారు. 20వ తేదీ ఉదయం మరల అరుణాచలం తిరిగి వచ్చి, ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లుగా గురువు గారు 4 నెలల గ్యాప్ తరువాత పాశ్చాత్యులతో చేసిన ఆంగ్ల సత్సంగాన్ని విని పులకించిపోయాను. సత్సంగమంతా చాలా హ్యూమరస్‌గా, అర్థవంతంగా, ఎంతో లోతైన అధ్యయనం లాగా ఉంది. వారి సహజ రీతిలో జోక్స్ కట్ చేస్తు చేసారు సత్సంగాన్ని గురుదేవులు. సాయంత్రం సత్సంగం తర్వాత గురుదేవుల సత్సంగం ఉంటుందని అనుకున్నాం. తరువాత





ఆనందం - ఈ అనుబంధం

సత్సంగం కాన్సిల్ అవడంతో నాకు ఆ అవకాశం లేదోమో అనిపించింది. ఊదీ దర్శనంలో "గురువుగారు మీ సత్సంగం వినాలని ఉంది" అని అడిగాను. ఆ రాత్రి గిరి ప్రదక్షిణ, మర్నాడు ఉదయం పూండీ, మరల మామూలుగానే సాయంత్రం గురుదేవుల దర్శన భాగ్యం కలిగింది. గురుదేవులు సత్సంగం కోసంగా, మేము వెళ్ళి అల్పాహారం ముగించి వచ్చేసరికి హాలంతా నిండిపోయింది. ఒక గంట వేచి ఉన్నాం. ఆ తర్వాత (రాత్రి 11 గంటలకు) గురుదేవులు వచ్చి బాబాకు నమస్కరించుకుని కుర్చీలో కూర్చున్నారు.

ఒకసారి అందరిని చూచి, 'చెప్పండయ్యా!' అని రెండుసార్లు అన్నారు. తర్వాత భోజనం చేశారా అని అడిగి, మరల 'ఊ॥ చెప్పండయ్యా' అని అన్నారో లేదో ఇక మన యూత్ అందుకున్నారు. ప్రశ్నలు వేశారు. గురువుగారు చాలా జోవియల్‌గా సరదాగా పిల్లలకి ఎట్లా చెప్పాలో అట్లా చెప్తూ అందరిని నవ్వించారు. గురువుగారి దగ్గర కూర్చొన్న జగదీష్, మరొకరు వారి పాదాలొత్తుతున్నారు. గురుదేవులు నాలుగైదు సందర్భాల్లో అత్యద్భుతంగా నవ్వారు. మొదట వారి గంభీరత్వాన్ని చూసి ఎవరూ వారిని ప్రశ్నలడగలేదు. వారే 'చెప్పండయ్యా'! అని అనడంతో ప్రారంభమైన సత్సంగం 2 గంటల 15 నిముషాలు జరిగింది. ఆ క్షణాలు జీవితంలోనే మధుర ఘడియలుగా నిలిచిపోయాయి.

మాతో సత్సంగం చేస్తున్నంత సేపు వారి బొటనవేలు, చూపుడు వేలు కదుల్తూనే ఉన్నాయి. అంటే హృదయ మందిరాన సాయి స్మరణ సాగుతోందని నాకన్పించింది. సత్సంగం చేయటంలో వారి ఇన్‌వాల్వ్‌మెంట్ చూసి నాకు ఎంతో ఆనందమనిపించింది. సత్సంగం చివర్లో ఒక కుర్రాడు "గురువుగారు! మీరు ఈ చక్కటి అవకాశాన్ని మాకు మూడు నెలలకొకసారైనా ఇస్తే బాగుంటుంది" అని అడిగితే వారు నవ్వి "మూడు నెలలా? నేను ఇంకా ఒక నెలో, వారమో అని అడుగుతావనుకున్నాను" అని అనడంతో ఒకటే నవ్వులు అన్నిచోట్ల! "ఊరకే అన్నాను లేవయ్యా!" అంటూ నవ్వుతూ వెళ్ళారు గురుదేవులు.

వారి చుట్టూ మేమందరం కూర్చొని మాట్లాడుతుంటే, తండ్రితో బిడ్డలు మాట్లాడుతున్నట్ల నిపించింది, వారి ప్రేమానురాగాలు చూసి, మరునాడు వరకు వారి ఎక్స్‌ప్రెషన్స్ గుర్తున్నాయి. ఇక ఆ తర్వాత అంతా కలలా అన్పించింది. రెండు మూడు సార్లు సత్సంగంలో "ఆయన్ను చూస్తే ఆనందం", "ఎందుకో తెలియదు, ఆయన్ని చూస్తే చాలు ఆనందం" అని అంటుంటే అనన్యప్రేమ, శరణాగతి అంటే వారిని చూస్తే గాని తెలియదనిపించింది. అలా వారి సత్సంగం వినాలన్న కోర్కెను జూన్ 2003 సంవత్సరం, జనవరి 2004 వ సంవత్సరంలో షిరిడీలో మరొక సారి తీర్చారు. వారిని తరచూ దర్శించాలని, వారి పాద దర్శనం చేసుకోవాలని అన్పిస్తుంది. వారు ఈ కోరిక కూడా తీరుస్తూనే ఉన్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే "అసలు శ్రీ బాబూజీతో అనుబంధమే ఆనందం", "తమ అణువణువు 'సాయి' అనే ప్రేమ పరిమళాలను వెదజల్లుతున్న శ్రీ బాబూజీతో అనుబంధం - 'సాయి' అనే ఆనందానుభూతికి ఆలంబనం"

– 'యువ' గురుబంధువు రాఘవేంద్ర









## ఒక్కటే బాట - అభయమే ప్రతీచోట

గురుచరణ స్మరణమనెడి బాటన పయనించు భక్తులకు వందనములు, సద్గురు అనుగ్రహమనెడి సాగరమున పుణ్యస్నానమాచరించి, వారు చెప్పిన మాటను మరువక, బాటను విడువక, వారి పదముల వెంట పయనించి, ఆచరణతో సద్గురు పాదోదక సేవనము చేయు భక్తులకు పాదాభివందనములు. **'సుఖతర మపరం నజాతుజానే గురుచరణ స్మరణామృతేన తుల్యం'** – సద్గురు చరణ స్మరణామృతముతో సాటియైన సుఖము లేదు. అన్న శాస్త్ర వాక్యానికి సాక్ష్యమా అన్నట్లు – సాయినామ స్మరణాన్ని , **'తచ్చింతనం తత్కథనం అన్యోన్యం తత్ప్రబోధనమ్'** – సద్గురుని గూర్చిన చింతనము, సద్గురుమూర్తి గూర్చిన భాషణము, సద్గురువుని గూర్చి పరస్పరము తెలియపరచుకొనుటయే జీవితలక్ష్యమై ఉన్నది, అన్న బోధకు భాష్యమా అన్నట్లు సత్సంగాన్ని ప్రసాదించిన మహితమూర్తి శ్రీ బాబూజీ చరణాలకు శతసహస్రకోటి వందనములు. 'నా నామం పలుకుతుంది' అన్న బాబా వాక్కునే 'సాయిబాబా' అన్న నామరూపంలో మనకు ఒక బుక్కుగా ప్రసాదించి ఆనందానుభవాన్ని అందచేస్తున్నారు గురుదేవులు. ఆ ఆనందానుభవాన్ని తనివితీరా ఆస్వాదిస్తూ, గురుదేవుల మాటకు అనుగుణంగా 'ఒకే దైవాన్ని – ఒకే నామాన్ని – ఒకే బాటను' ఆశ్రయించారు ఈ గురుబంధువు. ఆశ్రయించినది మొదలు, నేటి వరకు వారి అభయమే ఆలంబన అవుతోంది వీరికి. తానున్నది ఎక్కడైనా, ఏ క్షణమైనా, సర్వాంతర్యామి అయిన సద్గురువు సదా కాపాడుతున్నారన్నదే ఈ అనుభవం – అదే సద్గురు అనుగ్రహానికి ఉపమానం.

**గురుకృప.**

గురుదేవుల పాదపద్మములకు సాష్టాంగ నమస్కారములతో.... నాపేరు ప్రసాద్, తెనాలి. బాబా గురుదేవుల కరుణతో నాకు ప్రసాదించిన అనేక అనుభవాలలో ఒక దానిని మీతో పంచుకుంటూ అనుభవ స్మృతులలో పులకించాలని గురువుగారిని వేడుకుంటున్నాను. నేను ఒక క్లాత్‌షాపులో పని చేస్తుంటాను. నా ఆదాయం మాకు అస్తుబిస్తుగా ఉంటుంది. అయినా సం॥కు 2,3 సార్లు బాబా, గురుదేవులు షిరిడీ దర్శనం ఇప్పిస్తుంటారు. అది ఎలా సంభవమో అనుభవించే నాకు తప్ప ఎవరికి తెలియదు. గురుదేవులు అది నాకు ఇచ్చిన వరం. నా పిల్లలు ఇద్దరికి 6వ తరగతి నుండి డిగ్రీ వరకు అవసరమయ్యే బుక్స్, వగైరా అన్నీ బాబా మందిరం ద్వారా సమకూరుతున్నాయి. ఇంకా వారి దయతో అన్ని అవసరాలు గడచిపోతున్నాయి. కాని నా పరంగా బాబాకు ఏ సేవ చేయలేదు. కాని నేను గురుదేవుల మాట ఒక్కదాన్ని గట్టిగా ఆచరిస్తాను – సత్సంగం, నామం ఈ రెండు ఎక్కడ జరిగినా ఆలోచించకుండా వెళ్తుంటాను. అది కూడా బాబా, గురుదేవులదే. బాబా గురుదేవులు నన్ను ఎలా వెన్నంటి ఉంటున్నారో ఈ అనుభవం చెపుతుంది.



